


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 02 సెప్టెంబర్ 2025

# రహదారి పనులకు అడ్డంకులు

**300 సర్వే నెంబర్‌లో 23 ఎకరాల్లో ప్యారా ల్యాండింగ్ కమర్షియల్ వ్యాపారాలు**

**బ్లాస్టింగ్‌లతో ఇండ్లకు నష్టం**

**పశువులు, మనుషుల ప్రాణనష్టం**

**రైతుల భూముల్లో రాళ్లు, మట్టి పడిపోవడం**

**కలెక్టర్, తహసిల్దార్, ఎస్ఐలకు గ్రామస్తుల ఫిర్యాదు**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామం నుండి తెర్పోల్ హరిదాస్ పూర్ ఆర్ అండ్ బి శాఖ వారు డబుల్ రోడ్డు పనులు చేపట్టి ప్రభుత్వ గుట్ట (సర్వే నెంబర్ 34) నుండి అవసరమైన మట్టిని తీసుకుంటున్నారు. అయితే, ఈ పనులను ఆపే ప్రయత్నం హైదరాబాద్ కు చెందిన ప్రైవేట్ వ్యక్తి చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి తన 23 ఎకరాల పట్టా భూమి (సర్వే నెంబర్ 300) లో ప్యారా ల్యాండింగ్ స్థావరం, రెండు భారీ షెడ్లు నిర్మించి హెలికాప్టర్ వ్యాపారాలు, కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. అదే సమయంలో ప్రభుత్వ పనులకు అడ్డంకులు సృష్టిస్తూ తాసిల్దార్, పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదులు ఇస్తున్నాడని గ్రామస్తులు మండిపడుతున్నారు.



**అక్రమ తవ్వకాలు బ్లాస్టింగ్‌లు:**

సర్వే నెంబర్ 300 మల్లేపల్లి 34 సర్వేనెంబర్లో తెర్పోల్ ప్రభుత్వ భూమి నుండి అనుమతులు లేకుండా మైనింగ్ తరహా తవ్వకాలు జరిపి, బ్లాస్టింగ్‌లు చేయడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గతంలో బ్లాస్టింగ్ వల్ల ఇండ్లపై

మిగతా 2 లో..

# కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐకి అప్ప చెప్పడం కుట్రపూరిత చర్య

**మాజీ. ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి.**

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై అసత్య ప్రచారం చేస్తూ కుట్రపూర్వక చర్యలకు పునుకుంది. దీనికి నిరసనగా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం మెదక్ జిల్లా శంకరంపేట్ ఆర్ మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి కాలేశ్వరం జలాలతో పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం

మిగతా 2 లో..

# యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు...

**తాత్కాలిక మరమ్మత్తుల ద్వారా రవాణా పునరుద్ధరణ..**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**



**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

భారీ వర్షానికి సంబంధించి మెదక్ జిల్లాలో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. తాత్కాలిక మరమ్మతుల ద్వారా రవాణా పునరుద్ధరణ పనులు నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని పెద్ద శంకరంపేట నుండి నార్సింగ్ వెళ్లే రహదారిపై దానం పల్లి వద్ద భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారిని ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులు కల్వర్టులు వంతెనలు దెబ్బతిన్న వాటిని ప్రస్తుతం తాత్కాలికంగా మరమ్మతులు చేసి రవాణా పునరుద్ధరించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు.. ప్రభుత్వం భారీ వర్షాలపై సాయక చర్యలు ముమ్మరం చేస్తూ ఆదుకుంటుందని ఎవరు ఆందోళన

మిగతా 2 లో..

# యూరియా కోసం రైతుల పడిగాపులు




**మద్దూరు/మేజర్ న్యూస్....**

యూరియా కోసం రైతులు ఉదయం తెల్లవారుజామున ఐదు గంటల సమయం నుండి సాయంత్రం వరకు మద్దూరు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులు పడిగాపులు కాస్తు బారులు తీరారు. పలువురు మహిళా రైతులు యూరియా దొరుకుతుందో లేదో అని భావనతో ఉదయం వచ్చేటప్పుడే అన్నం సద్దులుగా తీసుకొని వచ్చి కార్యాలయం వద్ద భోజనం చేసి యూరియా కోసం నిరీక్షణ చేశారు. టోకెన్ల ప్రకారం కాకుండా కొంతమందికి అధికారులు అదనంగా బస్తాలు పంపిణీ చేయడంతో పలువురు

# కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐకి అప్ప చెప్పడం

# కుట్రపూరిత చర్య

(మొదటి పేజీ తరువాయి..)

మెదక్,శంకరంపేట్ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాళేశ్వరం ప్రాజెక్టును కుట్రపూరితంగా సిబిఐ కి కాంగ్రెస్ పార్టీ అప్పచెప్పుతుందని ఆరోపించారు .తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు ఒక దిక్సూచి లాంటిదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై అసత్య ప్రచారం చేస్తుందని ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు తెలంగాణను ఆంధ్ర నాయకులకు అప్పగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం కోసం మరో ఉద్యమం చేయడానికి అయినా సిద్ధమే అని అన్నారు. ఇదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆడుతున్న నాటకమన్నారు.అసెంబ్లీలో మాజీ మంత్రి హరీష్ రావు అన్ని సాక్షాలతో సహా సమాధానాలు చెప్పిన రేవంత్ ప్రభుత్వం కుట్ర పూర్వకంగా కాళేశ్వరం సిబిఐ వికీ అప్పచెప్పడం దురదృష్టకారం అన్నారు. తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి నీళు తెచ్చిన ఘనత కేసిఆర్ గారిదే అన్నారు. బనక చెర్లకు నీళ్లు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ,బిజెపి ప్రభుత్వాలు కుట్ర చేస్తూ ఆంధ్ర నాయకులకు పెత్తనం కోసం తోత్తులుగా మారినారు అన్నారు. ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణను ఆంధ్ర నాయకులకు అప్పజెప్పం.కాళేశ్వరం కోసం మరో ఉద్యమం చేయడానికి అయినా సిద్ధమే అని అన్నారు. కెసిఆర్ వల్లనే వచ్చిన తెలంగాణ బాగుపడుతుంటే చూడలేకుండా రేవంత్ ,బాబు ,మోడీ కావాలని కెసిఆర్ ను బద్నాం చేస్తూ కెసిఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు సిబిఐ కి అప్పచెప్పారు.తెలంగాణ నీళ్లను ఆంధ్రకు తీసుకుపోవాలని కుట్ర చేస్తున్నారు.మెడిగడ్డ రెండు పిల్లర్లు కొంగితే రిపేరు చేస్తే సరిపోతుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొడుతాం.ఒకవైపు తెలంగాణ రైతంగం యూరియా సంక్షోభంలో కురుకపై ఉంటే ప్రజాక్షేత్రంలో తిరిగే ముఖం లేక స్థానిక ఎన్నికల్లో ప్రజల దృష్టిని మళ్లించేందుకు సిబిఐ విచారణని కొత్త నాటకానికి తెరతీశారు. తెలంగాణ ప్రజలు రేవంత్ ఆడుతున్న ఈ అటెన్షన్ డైవర్షన్ కుట్రలను అర్థం చేసుకొని ప్రజాక్షేత్రంలోని వాటిని అడుగడుగునా తిప్పికొడుతాం అన్నారు. పోరాటాలతో సాధించిన తెలంగాణ గడ్డపై ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్రప్రదేశ్ జనాల కోసం రేవంత్ రెడ్డి ఆరాటం పడటం అత్యంత దుర్మార్గమైన చర్య. తెలంగాణకు వెన్నుపోటు పొడిచి ఏపీకి గోదావరి జిల్లాలను రాసిచ్చేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలు అసెంబ్లీ సాక్షిగా బట్టలు అయ్యాయి అని అన్నారు. తెలంగాణ వర సాంప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టును బలిచ్చేందుకు బాబు తెరమీకి తెచ్చిన బనకచర్ల తోనే ఈ మొత్తం కుట్రలకు బీజం పడింది. ఇప్పుడు రేవంత్ బాస్ రాహుల్ గాంధీ కాదు రేవంత్ ను వెనుకవుండి నడిపిస్తున్న బాసులు బాబు,మోడీ. బిఆర్ఎస్ పార్టీ పక్షాన కూడా మరింతగా ప్రజలను చైతన్య పరుస్తాం. బనకచర్లకు నీళ్లను తీసుకపోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్రనే ఇది. ఘోష్ కమిటీకి కూడా కేసీఆర్ హరీష్ రావు సాక్షాలతో సహా సమాధానాలు చెప్పారు. అసెంబ్లీలో మాజీ మంత్రి హరీష్ రావు అన్ని సాక్షాలతో సహా సమాధానాలు చెప్పిన రేవంత్ ప్రభుత్వం కుట్ర పూర్వకంగా కాళేశ్వరం సిబిఐ వికీ అప్పచెప్పడం దురదృష్టకారం అన్నారు.ఈ కార్యక్రమంలో శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు, పిఎస్ఎల్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు. సత్యనారాయణ గౌడ్, సుజాత శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ సర్పంచ్ లు కుమార్ గౌడ్,పూలపల్లి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, దయానంద యాదవ్, నాగరాజు, పోచయ్య, నాయకులు చిలక నాగరాజు, శ్రీనివాస్,సుధాకర్, రవీందర్, చంద్రం, మహిపాల్, రెడ్డి, బాగా రెడ్డి యాదగిరి, వెంకటేశం స్వామి ప్రసాద్ గౌడ్, వివిధ మండలాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు నారాయణరావుపేట విద్యార్థుల ఎంపిక

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:** ఈ నెల 5 నుండి 7 వరకు నిర్మల్ జిల్లాలో జరుగనున్న రాష్ట్ర స్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్ లో నారాయణరావుపేట జడ్పీహెచ్ఎస్ స్టూడెంట్స్ ఐదుగురు ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగా పోటీలలో వీరు ప్రతిభ ను చాటి, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారని స్కూల్ హెచ్ఎం నాగరాజు తెలిపారు. సోమవారం నారాయణరావుపేట పాఠశాల లో రూరల్ ఎస్సై రాజేష్ తో కలసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు స్టూడెంట్స్ ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే క్రీడలు, యోగ సాధన అలవాటు చేసుకోవాలన్నారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తాయి. చదువులోనూ, జీవితంలోనూ విజయం సాధించడానికి ఇవి అవసరం అన్నారు. జిల్లా స్థాయి పోటీలలో ఆర్టిస్ట్ యోగ లో రుష్మిక, యామిని లు, రితమిక్ యోగ లో లిఖిత, సిరి లు, ఫార్వర్డ్ బెండింగ్ లో వైష్ణవి లు బంగారు పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ తోట సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రహదారి పనులకు అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి..)

రాళ్లు పడి, పశువులు, మనుషులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి.రైతుల ఇబ్బందులు:23 ఎకరాల గుట్ట తవ్వకాల వల్ల ఏర్పడిన రాళ్లు, మట్టి కింద ఉన్న రైతుల భూముల్లో పడిపోవడంతో పి. రాజు గౌడ్, విట్టల్ గౌడ్, సుజిత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వీరస్వామి గౌడ్, వినోద్ గౌడ్, సుధా తదితరులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఎన్నిసార్లు అధికారులను సంప్రదించినా చర్యలు తీసుకోలేదని వారు ఆవ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ భూమి నుండి మట్టిని రోడ్డు నిర్మాణం కోసం పనులు చేస్తుంటే ప్రైవేటు వ్యక్తులు అడ్డుకోవడం అభివృద్ధి పనులకు ఆటంకమని ప్రభుత్వ పనుల పాడుకుంటూ అధికారులు చర్యలు తీసుకోవాలని గోపులారం తెర్పోల్ గ్రామస్తులు కలెక్టర్ . తహసిల్దార్. ఎస్ ఐ లకు ఫిర్యాదు చేశారు

## యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు..

(మొదటి పేజీ తరువాయి..)



చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. జిల్లాలో భారీ వర్షానికి దెబ్బతిన్న వివరాలను.. చేపడుతున్న పనులపై నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందించనున్నట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ నరసింహులు.. మండల ప్రత్యేక అధికారి సివిల్ సప్లై డిఎం జగదీష్ తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకిర్ అలీ.. ఆర్ఐ రమేష్.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు.. నారా గౌడ్. రాజేందర్ గౌడ్.. . దాచ సంగమేశ్వర్.. పెరుమాండ్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు

(మొదటి పేజీ తరువాయి..)

తెలుసుకున్న మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ అలీ రైతు వేదిక వద్దకు చేరుకొని పోలీస్ సిబ్బందితో కలిసి రైతులకు నచ్చజెప్పి కట్టుదిట్టం చేశారు. గంటల తరబడి నిరీక్షణ చేసిన యూరియా బస్తాలు అందక పలు రైతులు నిరాశతో వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా పలు రైతులు మాట్లాడుతూ రైతుల పంటల సాగుకు సరిపడా యూరియాను అందించడం లేదని దీంతో పంటలు తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. రెండు యూరియా బస్తాల కోసం 9 గంటలు పడి కాపులు కాయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల సాగుకు సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని పలువు రైతులు కోరారు.



సూర్య మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 02 సెప్టెంబర్ 2025

## ప్రారంభమైన క్రీడాపోటీలు

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :-**



మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాలలో మండల స్థాయిలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు సోమవారం నాడు క్రీడా పోటీ లను రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఎంఈఓ భీంసింగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఆటలు ఎంతో కీలకమైనవని, గెలుపు, ఓటములు రెండూ సమానంగా స్వీకరించాలన్నారు. విద్యార్థి భావి జీవితానికి చదువు ఎంత ముఖ్యమో, ఆటలు పాటలు ఆటపాటలు కూడా అంతే ముఖ్యమైనవే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్సూద్ పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖయ్యూం, వ్యాయామ ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, గీత, సుధాకర్ రెడ్డి, సురేందర్, స్వాతి, వీణ, రాజశేఖర్, రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం కోశాధికారి, కాంప్లెక్స్ హెచ్.ఎం తుకారం, లింగంపల్లి వైస్ ప్రిన్సిపాల్ రజిత, శంకర్ బాబు, ఆనంద్ రాజ్ , సుధాకర్ ,గంధం సరస్వతి ఫౌండేషన్ అధ్యక్షులు గంధం మల్లికార్జున్ పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి వేడుకలు



వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగేరి శ్రీహరి రవిశంకర్, మాజీ కౌన్సిలర్ రమేష్ హాస్పిటల్ సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

కోహీర్ మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లిలో సోమవారం నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి రాందాస్ లు హాజరయ్యారై నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవారికి రేషన్ సరుకులు అందాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్పిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లన్న పాటిల్, విజయేందర్ రెడ్డి, సాయిలు, నరసింహారెడ్డి అశోక్ రెడ్డి, కిష్టారెడ్డి, యువ నాయకులు సిహెచ్ జనార్ధన్, నసీర్, ఏ సురేష్, ఏసబ్ ప్రసాద్, కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, డీలర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన ప్లాట్లను చూపించాలని తాసిల్దార్ కు వినతి




**రేగోడు మేజర్ న్యూస్:**

గతంలో ఇచ్చిన ప్లాట్లను చూపించాలని స్థానిక తహసిల్దార్ దత్త రెడ్డి కి మండల కేంద్రమైన రేగోడు తాహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని దోసపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు సీనియర్ యువ నాయకులు గుర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే నంబర్ 1 లో 02/10/2023 లో పేదలకు ప్లాట్లు ఇవ్వడం జరిగిందని, కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి సహాయంతో తీసివేశారని, మీ దృష్టికి తేవడం కూడా జరిగిందని మీరు 01/09/2025 నాడు ప్లాట్లు సర్వే చేసి ఇస్తామని హామీ ఇచ్చారని ఈరోజు మధ్యాహ్నం వరకు చూసి ఈ కార్యాలయానికి వచ్చి మరోసారి వినతిపత్రాన్ని అందజేస్తున్నామని తెలిపారు.ఈనెల 8వ తేదీన ప్లాట్లను సర్వే చేసి లబ్ధిదారులకు ఇప్పిస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ రెడ్డి ,బాబుమియా, పిరారెడ్డి, కృష్ణ ,శ్రీకాంత్, సంగమేశ్వర్ రెడ్డి, మాణిక్యం, ఎల్లారెడ్డి, కమలయ్య,రాములమ్మ, శంకర్, లబ్ధిదారులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

### కాలనిలో మౌళిక వసతులు కల్పించాలి

### మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతిని**

మెదక్ : మెదక్ లోని పిల్లికోటల్ జర్నలిస్టుల కాలనిలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి,కాలనిలో మౌళిక వసతులు కల్పించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి అన్నారు.సోమవారం మాజీ మ్మెల్యే శశిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జర్నలిస్టుల కాలనీని సందర్శించి జర్నలిస్టుల ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో వెళ్లేందుకు రోడ్లు సరిగా లేవన్నారు. రోడ్లతో పాటు వర్షపు నీళ్ళు వెళ్ళేందుకు మోరీలను నిర్మించాలని అన్నారు. అలాగే ఇక కొంతమంది జర్నలిస్టుల ఇండ్ల ముందు కరెంటు స్తంభాలు లేవని వాటిని అధికారులు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. కాలనీలో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే కోరారు.

## యూరియా కోసం రైతుల బారులు..

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేటలో ప్రాథమిక సహకార వ్యవసాయ కేంద్రం వద్ద సోమవారం ఉదయం నుండి రైతులు యూరియా కోసం బారులు తీరారు . విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సొసైటీ వద్దకు చేరుకొని రైతులను వరుస క్రమంలో ఉంచి పోలీస్ పహారాలో ఎరువులకు సంబంధించి టోకెన్లు అందజేశారూ. ప్రస్తుతం అవసరమైన సమయంలో యూరియా దొరకకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు రైతులు పేర్కొన్నారు..



## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**



. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేటలోని మాధవ్ నగర్ కాలనీలో ప్రతిష్టించిన వినాయకుడికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సోమవారం వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. పేట మాణిక్ ప్రభు మందిరం. మాధవ నగర్. ప్రియాంక కాలనీ. హిందూ వాహిని యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద నిర్వాహకులు భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు..

## మా పెన్షన్ మాకు హక్కు:




**కొల్చారం మేజర్ న్యూస్.........**

కొల్చారం మండల కేంద్రం నుండి పి ఆర్ టీ యు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కూల్చారం మండలం నుండి మండల అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యం లో ఇందిరాపార్క్ లోని ధర్నా కార్యక్రమంలో భారీగా తరలి వెళ్లడం జరిగింది.మండల ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ ,మాజీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, దుర్గయ్య, ఎగొండ, గణేష్,సందీప్,వెంకట నర్సింలు,అరవింద్,దుర్గాప్రసాద్ సి పి ఎస్ ని ప్రభుత్వం వెంటనే రద్దు చేసి ఓ పి ఎస్ నీ ఈ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.

# పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు

## బొల్లారం మున్సిపల్ విద్యుత్ ఏడి మాధవరావు



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపల్ పరిధిలోని మాధవాని కుంటను మున్సిపల్ విద్యుత్ శాఖ ఏడి మాధవరావు, ఏఈ రామకృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. ఈ మేరకు గణేష్ నిమజ్జన ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గణేష్ నిమజ్జన ఏర్పాట్ల సందర్భంగా విద్యుత్ దీపాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యుత్, పోలీస్, వైద్య సిబ్బందిని నిమజ్జన ఏర్పాట్ల సందర్భంగా వారి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. మాధవాని కుంట వద్ద 28 లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనానికి విద్యుత్ సమస్యలు రాకుండా సిబ్బంది పర్యవేక్షణస్తుందని తెలిపారు. విద్యుత్ సిబ్బంది గణనాథుల నిమజ్జనంలో పాల్గొంటారన్నారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు అనుక్షణం పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమానికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు సహకరించాలని ఏడి మాధవరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ



**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్**
: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు అందజేస్తున్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఆదేశాల మేరకు సోమవారం నాడు మండలంలోని గొర్రెఘట్టు గ్రామంలో పెద్దగోపులారం మాజీ ఎంపీటీసీ బుర్కల పాండు, రాయికోడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరేశ్వర్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులందరికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ్మ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ వీరన్నపాటిల్ ,గ్రామ పెద్దలు గంగన్న ,వీరన్న ,టేకూరి వీరన్న ,కృష్ణ ,మల్లయ్య , శివరాజ్ ,నవీన్ ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారెడ్డికి గౌరవ డాక్టరేట్

**కొండాపూర్ మేజర్ న్యూస్**
హైదరాబాద్ నాంపల్లి సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్న మల్లెపల్లి నరసింహారెడ్డిని గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్, సుధాకర్ మాట్లాడుతూ నరసింహారెడ్డి చేసిన సేవలతో గ్రామానికి అరుదైన గౌరవం దక్కిందని అభినందనలు తెలిపారు.



# 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గాంధీనగర్

## ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ పి.చంద్రయ్య



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీ అభివృద్ధికి గత 20 ఏళ్లుగా ఆమడ దూరంలో నిలిచిందని ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ పి.చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన బొల్లారంలో మాట్లాడుతూ... గాంధీనగర్లో సమస్యల పరిష్కారానికి అధికారులు మాజీ పాలకవర్గ సభ్యులు చొరవ చూపకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందని తీవ్రంగా మండిపడ్డారు. కాలనీలో ముఖ్యమైన సమస్యలను ప్రస్తావిస్తూ రోడ్లు, మురుగునీటి వ్యవస్థ, విద్యుత్, డంపు యార్డు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక మున్సిపల్ అధికారులు కాలనీ సమస్యలను స్వయంగా పరిశీలించి చూసిన సమస్యలు సమస్యలుగానే ఉన్నాయన్నారు. గత 20 సంవత్సరాల కాలంలో పాలకులు చేయని అభివృద్ధి పనులను తామే చేశామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని గుర్తించాలన్నారు. గత ఎన్నికల్లో ప్రజల తీర్పు అందరికీ తెలిసిందేనన్నారు. ఇక రాబోయే ఎన్నికల్లో సైతం టిఆర్ఎస్ పార్టీని లేకుండా చేయడం ఖాయమన్నారు. సమస్యలు పరిష్కరించే ప్రభుత్వానికే ప్రజలు అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. అన్ని మేమే చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని స్థానిక టిఆర్ఎస్ నాయకులను విమర్శించారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం




**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**
సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ గారు వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, వాటి స్థితి, జాప్యానికి గల కారణాలను సంబంధిత యస్.హెచ్.ఓలతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు చేసే ప్రక్రియలో ఎలాంటి అలసత్వం చూపరాదని, ప్రజా సమస్యలను చట్టపరంగా సత్వర పరిష్కారం చేయాలని ఆయన యస్.హెచ్.ఓలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ"మీ సమస్యలకు స్థానికంగా పరిష్కారం లభించని సందర్భంలో మూడవ వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు, పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావడమే ప్రజావాణి కార్యక్రమం ఉద్దేశ్యం" అని అన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు

# రోడ్డు సౌకర్యం లేక విద్యార్థుల అవస్థలు

**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా పాఠశాలకు వెళ్లే రోడ్డు మొత్తం గుంతలతో బురదమయమై ప్రయాణానికి అనుకూలంగా లేకుండా మారింది.గ్రామం నుండి పాఠశాల వరకు సుమారు ఒక కిలోమీటరు దూరం ఉండటంతో విద్యార్థులు ప్రతిరోజూ ఆ మార్గంలోనే ప్రయాణించాల్సి వస్తోందనీ విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు స్పందించాలని . ఈ క్రమంలో పలువురు పిల్లలు రోడ్డు మీద జారి కిందపడిపోతుండగా, మరికొందరు పూర్తిగా వెళ్లలేక ఇంట్లోనే ఉండిపోతు చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పరిస్థితిని పట్టించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా వెంటనే స్పందించి కొత్త రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.



# రికార్డు ధర పలికిన కాజిపల్లి జర్నలిస్టు కాలనీ గణేష్ లడ్డు

**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి జర్నలిస్ట్ కాలనీ గణేష్ లడ్డు ఏకంగా 83,000వేలతో రికార్డు ధర పలికింది. సోమవారం కాలనీలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమం తో పాటు గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జరిగిన వేలంపాటలో స్థానిక యువజన నేత కుమార్ యాదవ్ ముచ్చటగా రెండోసారి గణేష్ లడ్డూను రికార్డు ధర 83 వేలతో సొంతం చేసుకున్నారు. రెండుసార్లు లడ్డును దక్కించుకోవడం పట్ల కుమార్ యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. గణనాథుని కృపాకటాక్షాలు ఉన్నందునే లడ్డూను సొంతం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించి లడ్డును అందజేశారు. అనంతరం నిమజ్జన శోభాయాత్రలో స్టెప్పులతో నృత్యాలు చేస్తూ...కాలనీ సమీపంలోని కుంటలో గణేష్ నిమజ్జన క్రతువు దిగ్విజయంగా పూర్తి చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు ప్రతినిధులు, కాలనీవాసులు, చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.



## సంగారెడ్డిలో పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా

# భారీ నిరసన




**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

సెప్టెంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సంగారెడ్డిలో భారీ స్థాయిలో ఉద్యోగుల నిరసన కార్యక్రమం జరిగింది. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉదయం ప్రారంభమైన ఈ ధర్నాకు వివిధ విభాగాల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షన్ దారులు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని టి.జి.ఈ.జె.ఎ.సి. చైర్మన్ మహమ్మద్ జావీద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉద్యోగుల న్యాయమైన హక్కు అయిన పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించాలని జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. 2004 తర్వాత చేరిన ఉద్యోగులను కొత్త పెన్షన్ పద్ధతిలోకి నెట్టివేయడం అన్యాయమని, దీనివల్ల వృద్ధాప్యంలో ఉద్యోగులు భద్రత లేకుండా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జెఏసి చైర్మన్ జావీద్ అలీ మాట్లాడుతూ, "ఉద్యోగుల భవిష్యత్తు కాపాడుకోవాలంటే పాత పెన్షన్ పద్ధతి పునరుద్ధరణ తప్పనిసరి. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయక తప్పదు" అని హెచ్చరించారు. కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తూ ఆవరణను హోరెత్తించిన అనంతరం నిరసన ముగిసింది. తరువాత పెద్ద సంఖ్యలో సంగారెడ్డి ఉద్యోగులు బస్సులు, వాహనాల ద్వారా హైదరాబాద్ తరలివెళ్లి రాష్ట్రవ్యాప్త బహిరంగ సభలో పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, "ఈ ఉద్యమం కేవలం ప్రస్తుత ఉద్యోగుల కోసమే కాదు, భవిష్యత్తులో ప్రభుత్వ సేవలో చేరబోయే యువత తరాల భద్రత కోసం కూడా" అని వివరించారు. ఐక్యంగా కదిలి వస్తే విజయాన్ని సాధించగలమని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ కార్యదర్శి వేల్పురు రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, కేంద్ర సంఘం బాధ్యులు గౌస్ హష్మీ, నిర్మల రాజకుమారి, సిద్దిరాములు, పట్టణ అధ్యక్షులు–కార్యదర్శులు వెంకటేశం, యాదవ్ రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగ సంఘం నాయకులు షరీఫ్, నాగరాజు, ఉపాధ్యాయ సంఘం, డ్రైవర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వట్టిపల్లి పోలీస్ స్టేషన్ గురించి, స్థలాన్ని పరిశీలించిన, డి.ఎస్.పి సత్తయ్య.



**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు సొంత భవనం లేక, మార్కెట్ కార్యాలయంలో ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. పోలీస్ స్టేషన్ లో ఆయుధాల గది, స్త్రీనేరస్తులగది, పురుషనేరస్తుల గది లేక చాలా ఇబ్బందులు ఏర్పడుచున్నవి . ఇబ్బందులు గుర్తించి, ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ ,నూతన భవన నిర్మాణానికి కృషి చేయుచున్నారు .సోమవారం నాడు డిఎస్పి సత్తయ్య, సిఐ అనిల్ కుమార్, ఎస్ఐ లవ కుమార్ గారల ఆధ్వర్యంలో ,వట్పల్లి శివారు సర్వేనెంబర్ 10 ,గొర్రెకల్ శివా రుసర్వేనెంబర్ 30లొ,స్థల పరిశీలన చేసినారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిఎస్పి ,సిఐ,ఎస్ఐ తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో కాంగ్రెస్ నేతల సంబరాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ అసెంబ్లీలో నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా సోమవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ నేతలు సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణాసంచా కాల్చి ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకున్నారు. బీసీ బిల్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ కి దక్కిందని టీజీఐఏసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ గత వందేళ్లలో ఎవరు చేయలేని సాహసాన్ని కాంగ్రెస్ చేసిందన్నారు రాష్ట్రంలోని బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కూన సంతోష్, కిరణ్ గౌడ్, సిద్దన్న గంగేరి శ్రీహరి, సత్తన్న,జార్జ్, ఉదయ భాస్కర్, మహేష్, వెంకట్ రాజు, మరియు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీళ్ల కోసం ధర్నా నిర్వహించిన మహిళలు



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని కొత్తచెరువు తాండ గ్రామపంచాయతీ పరిధిలో గల ధర్మసాగర్ గేటు సమీపాన గల తాండ మహిళలు నీళ్ల కోసం నర్సాపూర్ మెదక్ ప్రధాన రహదారి 765 రోడ్డుపై సోమవారం రోజున అరగంట పాటు రాస్తారోకో ధర్నా నిర్వహించారు. వాహనాలు స్తంభించడంతో విషయం తెలుసుకున్న ఎస్సై రంజిత్ రెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని గిరిజన మహిళలకు నచ్చ చెప్పారు. సంబంధిత అధికారులకు సమస్యను విన్నవించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలపడంతో గిరిజనులు రాస్తారోకో విరమించారు. గత కొన్ని రోజులుగా నీళ్లు రావడంలేదని పలుమార్లు చెప్పినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని గిరిజనులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంపీఓ కళిముల్లా సెక్రటరీ సిరాజుద్దీన్ ట్యాంకర్ సహాయంతో నీటిని సరఫరా చేశారు.

## కమిషనర్ కి వినతి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ 6 వ వార్డులో రోడ్లు మరమ్మతులు, విధిదీపాలు గురించి సోమవారం మున్సిపల్ కమిషనర్ కు బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో కృష్ణ నగర్ కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కాలనీలో రోడ్లు గుంతల మయంగా మారడంతో వినాయక నిమర్జనం ఊరేగింపులో ఇబ్బంది కలుగుతుందన్నారు. సిద్దాపురం గౌని లోని ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయింది అన్నారు. కాలనీలో గత మూడు నెలలుగా కొన్ని వీధి దీపాలు వెలగడం లేదన్నారు. వెంటనే వీధి దీపాలు, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భగవాన్, సగం రాములు, మంబిగారిఆంజనేయులు, బోయిని జగదీష్, చందు, నీలకంఠం తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ రంజిత్ రెడ్డి సోమవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహి%శీ%చారు. పెండింగ్లో ఉన్న చాల్లన్లను వెంటనే కట్టుకోవాలని వాహనదారులకు తెలియజేశారు. మొబైల్ తో మాట్లాడుతూ బైక్ ను నడపరాదని, హెల్మెట్ తప్పక పెట్టుకొని బైక్ నడపాలని ద్విచక్ర వాహనదారులకు ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీలో తనతోపాటు సిబ్బంది ఉన్నారు.




## ప్రశాంత వాతావరణంలో నిమర్జనాలు జరపాలి

**పాపన్న పేట మేజర్ న్యూస్:**



ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలు జరపాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...ప్రస్తుతం చెరువులు, కంటలు నిండుగా ఉన్నందునా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చిన్నపిల్లలను చెరువులు, కుంటలు వద్దకు తీసుకువెళ్లవద్దన్నారు. నిమజ్జనం చేసే సమయంలో చెరువులు, కుంటల్లో లోతుగా ఉన్న ప్రదేశాలకు వెళ్లవద్దన్నారు. కండీషన్ లో ఉన్న వాహనాలను మాత్రమే నిమర్జనాలకు వినియోగి ంచాలన్నారు. అనుభవజ్ఞులైన, లైసెన్స్ పొందిన డ్రైవర్లతో వాహనం నడిపించాలని సూచించారు. డీజే సౌండ్లకు అనుమతి లేదన్నారు. నిబంధనలు పాటిస్తూ చీకటి పడేలోపు ప్రశాంతంగా గణేష్ శోభాయాత్ర, నిమర్జనం నిర్వహించాలన్నారు.

## గణనాథులను దర్శించుకున్న... మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



పటాన్ చేరు పట్టణ పరిధిలోనీ గోనెమ్మ బస్తీలో ఏర్పాటు చేసిన గణపయ్య మండపాలను, దర్శించుకొని ప్రత్యేక పూజలు, నిర్వహించిన,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పటాన్ చేరు పట్టణ పరిధిలోని గోనెమ్మ బస్తీలో ఏర్పాటుచేసిన గణపయ్య దర్శన భాగ్యం తో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గణనాథులను, కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి కోటి రాజు, సుధాకర్, రాజు, భూపాల్, లడ్డు, మల్లేష్, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

హైదరాబాద్ పట్టణంలోని తాజ్ కృష్ణాలో సోమవారం ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పరిచయం మరియు ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి గెలుపు కృషికై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నలితెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఉపరాష్ట్రపతి ఎమ్మెల్సీ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు మరియు సహచర ఎమ్మెల్యేల బృందం మరియు ఎమ్మెల్సీలు పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాలకు నీట మునిగిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ నియోజకవర్గంలోనినాగల్ గిద్ద మండలం ఆదత్ పూర్, వడదామా మరియు ఎస్గి గ్రామాల రైతుల పంట పొలాలు సింగూర్ నీటిలో మున్నా కురిసిన వర్షానికి వరి, పత్తి, పెసరు, మినుము తదితర పంటలు నీట మునిగి రైతులు చాలా నష్టపోయారని వారికి పంట నష్టపరిహారం ఎకరానికి 20,000 రూపాయలు మరియు ప్రతి వర్షాకాలం సింగూర్ నీటి ద్వారా ఈ గ్రామాల రైతులు చాలా పంట నష్టపోతున్నారని దీనికి ప్రత్యామ్నాయంగా ప్రతి సంవత్సరం ఎకరాకు 10,000 రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పంట నష్టపోయిన రైతులు బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రైతులకు యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..



**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో రైతులకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. సోమవారం ఉదయం పెద్ద శంకరంపేటలో పిఏసిఎస్ ఎరువుల దుకాణం వద్ద రైతులు బారులు తిరిగి ఉండడంతో అదే సాయం సమయంలో అక్కడికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి రైతులతో మాట్లాడారు.. ఉదయం నుండి రైతులు బార్లు తీరడంతో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వ్యవసాయ అధికారులతో.. సొసైటీ బాధ్యులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది లేకుండా యూరియా అందించాలని పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి పాలనలో రైతులు ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు.. గత బి.ఆర్.ఎస్ హయాంలో ఒక్కరోజు కూడా యూరియా ఇబ్బంది లేకుండా ప్రభుత్వం రైతులందరికీ యూరియాను సరఫరా చేసిందని గుర్తు చేశారు.. గత కొన్ని రోజులుగా రైతులకు యూరియా దొరకకపోవడంతో అవస్థలు పడుతున్నారన్నారు.. ప్రభుత్వం వెంటనే రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ .మాజీ రైతు బంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్.. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాణిక్ రెడ్డి దత్తు సుభాష్ శంకర్ గౌడ్ అంజయ్య సంగ్రామ్ తదితరులు పాల్గొన్నారు..

# గణనాథుడికి ప్రత్యేక పూజలు



**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్..**

ప్రతి సంవత్సరం వినాయక చతుర్థిని పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి,దేవుడి పట్ల భక్తి,దైవ చింతన,ఆధ్యాత్మికత కలిగి ఉండడం గొప్ప విషయమని టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,స్థానిక ప్రధాన అర్చకులు అంజయ్య స్వామి అన్నారు.టేక్మాల్ మండల పరిధిలోని దన్నారం గ్రామంలో ఏర్పాటు శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశుడి వద్ద సోమవారం ఉదయం గణపతి హోమం మరియు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు.గ్రామానికి చెందిన నాయికోటి బస్వరాజు రజిత దంపతులు,లాడే శ్రీనివాసు శ్రావణి దంపతులు ఈ యొక్క హోమంలో పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు అంజయ్య స్వామి చేత గారి చేత ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నిర్వహుకులు తెలిపారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి సిద్దు యూత్ కాంగ్రెస్ నాయకులు గౌతమ్, లక్ష్మణ్, మహేష్ రెడ్డి,సుబ్బారావు సంగమేశ్వర్,శ్రీకాంత్, ప్రవీణ్, వెంకట్, నారాయణ గౌడ్, స్థానిక శ్రీరామ యూత్ సభ్యులు అంతయ్య, శ్రీశైలం, రాములు, అశోక్,దత్తు,రమేష్,వెంకట్, మహేష్,నవీన్, శ్రీరాములు, ఆంజనేయులు,శివ,మల్లేశం గ్రామ ప్రజలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణనాధునికి ఘనమైన పూజలు:

**కొల్చారం మేజర్ న్యూస్.....**



కొల్చారం మండల వ్యాప్తంగా గణనాథునికి ఘనమైన పూజలు నిర్వహిస్తున్న భక్తులు తమ శక్తి మీరా పూజలు నిర్వహించి గణనాథుని కృపకు పాత్రులు అవుతున్నారు చిన్న పెద్ద తేడా లేకుండా వినాయక నవరాత్రులను కన్నుల పండగగా జరుపుకుంటున్నారు వినాయక మండపాలు కన్నుల పండగ గా అలంకరించి డీజే చప్పుడుతో విద్యుత్ దీపాలతో అలంకరించి మండపాలను అందంగా అలంకరించారు మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో భక్తితో గణేశా నవరాత్రులు కన్నుల పండగ గా జరుపుకుంటున్నారు పూజలు నిర్వహించి అన్నదాన వితరణ చేస్తున్నారు గణనాథుని దర్శనానికి పలు రాజకీయ నాయకులు గణనాథుని దర్శించుకుని చల్లగా చూడాలని వేడుకుంటున్నారు యువకులు గణనాథుని ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# నేడు కాంగ్రెస్ బిసి రిజర్వేషన్ సంబరాలు



**కొల్చారం మేజర్ న్యూస్..**

కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నేటి బిసి 42 శాతం రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా నర్సాపూర్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలి నాగుల గారి మల్లేష్ గౌడ్తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం నేపథ్యంలో నేటి రోజున ఉదయం 10:00 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు ర్యాలీ,పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరుగుతుంది. ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే , లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ కి, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ కి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు.నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ఆదేశాల మేడకు..కావున మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అన్ని మండలాల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలు,కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలి.

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి రాంప్రసాద్



**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్**

మండలంలో ని ఫర్టిలైజర్ దుకాణాలను మండలం వ్యవసాయ అధికారి రాంప్రసాద్ గారు సందర్శించి యూరియా అందుబాటులో ఉంది కావున రైతులు అవసరం మేరకు మాత్రమే తీసుకు వెళ్ళగలరు, యూరియా దొరకదు అని రైతులు ఎవరు కూడా అదర్య పడవసిన అవసరం లేదు, యూరియా కంటిన్యూ గా అవసరం మేరకు రావడం జరుగుతుంది అని తెలియజేశారు.

## ఓ. పి. ఎస్ సాధనకై హైదరాబాద్ తరలిన జిల్లా తపస్ నాయకులు....

**చేగుంట:: మేజర్ న్యూస్::**




పాత పెన్షన్ విధాన సాధనకై హైదరాబాద్ లో సోమవారం టీ. జి. ఈ. జె. ఏ. సి నేతృత్వంలో జరిగిన ఆత్మగౌరవ సభకు తపస్సు జిల్లా నాయకులు తరలి వెళ్లారు. మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ ల నేతృత్వంలో మండలాలకు చెందిన నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేస్తామని ఆమె వచ్చారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకొని ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారన్న నమ్మకం ఉందని ఇక ముందు కూడా ఇలాగే మొండి వైఖరి అవలంబిస్తే ఉద్యమం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు నర్సింలు, ప్రసాద్ రెడ్డి, తిరుపతి, పోచయ్య, దుర్గాప్రసాద్, ప్రభాకర్, స్వామి, సిద్దు,నరేందర్,తులసీరామ్, రమేష్,సంతోష్, సత్యనారాయణ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**రేగోడు మేజర్ న్యూస్:**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని స్థానిక ఎస్సై పోచయ్య మండపాల నిర్వాహకులకు సూచించారు. రేగోడు మండలంలోని ప్యారారం లో సోమవారం హనుమాన్ మందిర్ వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్సై మాట్లాడుతూ డీజే లకు అనుమతి లేదని ఎక్కువ రాత్రి చేయకుండా సామరస్యంగా గణేష్ నిమర్జనాలను జరుపుకోవాలని ఎస్సై పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు,సంతోష్,రఘునాథ్,భూమ్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**రేగోడు మేజర్ న్యూస్:**



వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం సోమవారం రేగోడు మండల పరిషత్ కార్యాలయం వద్ద పిసిసి సభ్యులు మున్నూరు కిషన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చోటు మియా, పార్టీ శ్రేణులతో కలిసి 14 మంది లబ్ధిదారులకు రూ. 4 లక్షల 48 వెయ్యిల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు యాదగిరి,రాజేందర్ పాటిల్, మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్,ఏఎంసీ డైరెక్టర్ భద్రారెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పిర్యా నాయక్,జ్ఞానేశ్వర్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## రేబర్తి లో వనమహోత్సవ కార్యక్రమం

**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలోని పాఠశాలలో మండల ఎంపీవో గద్ద వెంకటేశ్వర్లు మండల విద్యాధికారి వరదరాజు సోమవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మునగ, సింధూర, మందార, గులాబి తదితర పూల మొక్కలను నాటారు. అనంతరం ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రబాను, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా లో సంగారెడ్డి జిల్లాకు 31 వ స్థానం.

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



శనివారం నాడు విడుదల చేసిన నేషనల్ స్టూడెంట్ పర్యావరణ కాంపిటేషన్ (ఎన్.ఎస్.పి.సి) 2025 లో తెలంగాణ రాష్ట్రంలో మొదటి 100 మందిలో సంగారెడ్డి జిల్లా నుండి1నుండి 5వ తరగతి వరకు 15 మంది, 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు 5 మంది, 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు 11 మంది, అండర్ గ్రాడ్యుయేషన్ విభాగంలో నలుగురు, విద్యార్థులు కాని వారు ముగ్గురు ఎంపికైనారని వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.దేశంలోని మొదట 100 పాఠశాలలో సదాశివపేట కు చెందిన సెంట్ మేరీ హై స్కూల్ 46 వ స్థానం దక్కించుకుంది.సంగారెడ్డి జిల్లా నుంచి 115 పాఠశాలలు ఈ పోటీలో పాల్గొన్నాయని, దేశంలో మొదటి 50 నగరాలలో సంగారెడ్డి 9254 స్కోర్ తో 31 వ స్థానంలో నిలిచిందని వారు తెలిపారు.. మంచి ప్రతిభ కనబరచిన వారిని DEO అభినందించారు.

## గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల కేంద్రములోని శ్రీ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద సోమవారం గ్రామానికి చెందిన నందిని ట్రేడర్స్ ప్రొప్రైటర్ రాగుల భూమయ్య పటేల్ లావణ్య దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నందిని ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూమయ్య పటేల్ మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ లైఫ్ స్టీల్ ఏజీఎం నరేష్ రెడ్డి, బీడీయం హరీష్, యస్వో మహేష్, గోవిందుపల్లి శ్రీకాంత్ సంగమేశ్వర్ సతీష్ లక్ష్మణ్ జగన్ ,శివ, శ్రీకాంత్, సాయి శివకాంత్, పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు ,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లు

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని వినాయక నిమజ్జనం రాబోతున్న సందర్భంగా పట్టణంలోని నేషనల్ హైవే పక్కన ఉన్న సర్వే కుంట ను పరిశీలించిన తహసిల్దార్ రజనీకుమారి కమిషనర్ దేవేందర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజా గౌడ్ ఎస్ఐ బాలరాజు మేనేజర్ రఘువరన్ కరెంటు ఏఈ తిరుపతిరెడ్డి చెరువును పరిశీలించి అక్కడ గ్రావెల్ ద్వారా చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయు స్థలంలో పూర్తిగా మట్టి తోటి నింపి పరిశుభ్రంగా తయారు చేశారు అక్కడ ఉన్నటువంటి పొదలను బుష్ కటింగ్ ద్వారా తొలగించారు బ్లీచింగ్ పౌడర్ ప్రదేశం అంతట చల్లి అదే మాదిరిగా నిమజ్జనం రోజు భక్తులకు టెంట్లు విద్యుత్ అలంకరణ త్రాగునీటి వసతి హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులు తెలిపారు



# ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టులు



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం పోలీసులు ఆశ వర్కర్లను ముందు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్నామని జీతాలను పెంచాలనే విషయంలో చలో కమిషనరేట్ ముట్టడికి బయలుదేరుతున్న తరుణంలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం దారుణంఅన్నారు.ఈ కార్యక్రమంలోఆశ వర్కర్లు బండారి లక్ష్మి, కొమ్మట బాలమణి, ఉన్నారు.

# నేలకొరిగిన మొక్కజొన్న పంట

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన భాజా తిరుమల్ యొక్క మొక్కజొన్న పంట భారీ వర్షాలకు నేల కొరగడం జరిగింది. ఆరు గాలం శ్రమించి పండించిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో పంట పూర్తిగా నష్టపోయిందని ఆవేదన గురయ్యాడు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

# బంగ్లా పై నుంచి కింద పడ్డ వ్యక్తికి తీవ్ర గాయాలు

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామంలో నిర్మాణంలో ఉన్న చర్చి వద్ద సోమవారం ప్రమాదం జరిగింది. నిజాంపేటకు చెందిన మేస్త్రీ మాసుల రాజు నాలుగో అంతస్తు నుంచి జారి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన రెండు కాళ్లు విరిగిపోయాయి. తీవ్ర గాయాలైన రాజును స్థానికులు గమనించి వెంటనే ప్రైవేటు వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# వరి పంటకు ఆవు పెరుగుతో మంచి సూక్ష్మ పోషకాలు లభిస్తాయి..

**రామాయంపేట మేజర్ న్యూస్**

ఆవు పెరుగుతో వరి పంటకు మంచి సూక్ష్మ పోషకాలు లభిస్తాయని నిజాంపేట మండలం కల్వకుంట గ్రామ రైతు రత్న గారి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ఒక



ఎకరం వరి ఫర్టిలైజర్ వాడకుండా 5 కిలోల ఆవు పెరుగు ఒక లీటరు గోమూత్రము 100 గ్రాములు ఇంగువ అద్దకిలో బెల్లము నిల్వ ఉంచిన ఐదు రోజులు పెరుగు ఇవన్నీ కలిపి 200 లీటర్ల డ్రమ్ములో కలిపి పుల్లటి మజ్జిగ తయారు చేసి వరికి స్ప్రే చేసుకున్నట్లయితే వరి తెగుళ్ల నివారణతో పాటు పచ్చదనంగా మారుతుందని అలాగే పెరుగులో సూక్ష్మ పోషకాలు బాగా లభిస్తాయన్నారు.

# అకాల వర్షాలతో ఆస్తి నష్టం చాలా బాధాకరం

## మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలంలో పర్యటించిన మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

భారీ వర్షాల కారణంగా మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలంలోని గాజిరెడ్డిపల్లి, బూర్గుపల్లి,కాపరయిపల్లి,ధూప్ సింగ్ తండాలలో జరిగినటువంటి పంట నష్టం,ఆస్తి నష్టం,మరియు ఇండ్లు, బ్రిడ్జిలు కూలిపోవడం జరిగిందని సోమవారం నాడు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లేశం గౌడ్ వాటిని పరిశీలించడం జరిగింది అదేవిధంగా రాజ్ పేట్ గ్రామానికి చెందిన సత్యనారాయణ, యాదగౌడ్ వరుదలో కొట్టుకపోయి ప్రాణాలు కోల్పోవడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ,మీ అండగా ఉంటామని,అధైర్య పడవద్దని వారికి చెప్పడం జరిగింది మీ ఏ కష్టం వచ్చిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అండగా ఉంటారని ఏ సమస్య ఉన్న మీకు తోడుగా అండగా ఉంటాడని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి జనగాం ప్రబారి నందా రెడ్డి జిల్లా కార్యదర్శి బాలరాజు , కలికి నాగరాజు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి విజయ్ కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ , జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ గారు అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్ హవేలీ ఘనపూర్ మండల్ బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ ,జిల్లా నాయకులు లోకేష్ వెంకట్ శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శులు సంఘసాని రాజు,శ్యామ్, ప్రభు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు సాయిబాబా గారు, కార్యదర్శులు సురేందర్ గౌడ్ , బూత్ అధ్యక్షులు ప్రవీణ్, గంగారం, సాయిరాం, కిష్టయ్య, కుమార్, నరేష్, అనిల్, అనిల్ నాయక్, మండల నాయకులు భీమ్ రాజ్, సాయి, రాజు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నకు పిఆర్టియు నాయకులు

## సిపిఎస్ రద్దుకై చలో హైదరాబాద్ కు మెదక్ పట్టణం నుండి భారీగా బయలుదేరిన పిఆర్టియుటీఎస్ శ్రేణులు..




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

సిపిఎస్ విద్రోహ దినం పురస్కరించుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆశనిపాతముగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని ఏకైక డిమాండ్ తో సోమవారం పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నా కార్యక్రమం కు జిల్లా నుండి భారీ ఎత్తున తరలివెళ్లిన పిఆర్టియుశ్రేణులు. మెదక్ పట్టణం నుండి 300 మంది ఉపాధ్యాయులతో చలో ధర్న కార్యక్రమానికి మెదక్ జిల్లా కేంద్రం నుండి వివిధ వాహనలలో బయలుదేరారు .ఈ సందర్బంగా పిఆర్టియుటీఎస్ నాయకులు తాళ్ళ శ్రీనివాస్, ఎల్.మల్లారెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, లు మాట్లాడుతూ... సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు పిఆర్ టీయూ ఉద్యమం కొనసాగిస్తుందని అన్నారు . ఉద్యోగ , ఉపాధ్యాయులు ఆశని పాతంగా మారిన సిపిఎస్ విధానం ను వెంటనే రద్దు చెయ్యాలని అన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం వెంటనే సిపిఎస్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు మహేష్, పంతులు రాజు , దాసరి సురేష్, అంజనాచారి , షిరిగే చంద్రశేఖర్, వీరేశం ఇమ్మడి సంతోష్ కుమార్ , హరిబాబు , రమేష్, తదితరులు ఉన్నారు .

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయండి...

**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక పురపాలికలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని నిర్మాణ దశలను బట్టి విడతలవారీగా ప్రభుత్వము లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేస్తుందని దుబ్బాక పుర కమిషనర్ కే.రమేష్ కుమార్ తెలిపారు. సోమవారం దుబ్బాక పట్టణంలోని 15వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ



ఇళ్ల నిర్మాణ పనులను పుర సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికలో 346 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గాను ఇప్పటివరకు 222 ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసినట్లు వాటిలో 26 ఇండ్ల నిర్మాణాలు బేస్మెంట్ దశలో 90 నిర్మాణాలు పిల్లర్లు పూర్తయిన దశలో 36 ఇండ్ల నిర్మాణాలు పిల్లర్ల కొరకు తీసిన గుంతల దశలో ఉన్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 7 ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి బేస్మెంట్ దశ పూర్తి కావడంతో వారికి ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు సాధ్యమైనంత తొందరగా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట పురపాలిక మేనేజర్ శ్రీనివాస్ వార్డ్ అధికారులు జ్యోతి నరసయ్య మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు



**మద్దూరు/మేజర్ న్యూస్....**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని మద్దూర్ మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ దూల్మిట్ట మండల అధ్యక్షులు మంద యాదగిరిలు అన్నారు. సోమవారం మద్దూరు మండల కేంద్రంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ నివేదికను నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా కేసీఆర్ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది అన్నారు. సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్ దేనిని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేయాలని గొప్ప సంకల్పంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించినట్లు వారు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో నీ బీడు భూములని పచ్చబడినట్లు తెలిపారు. సిబిఐ ఎంక్వయిరీ పేరుతో కేసీఆర్ ను ఇబ్బందులు గురి చేస్తే తెలంగాణ ప్రజలు సహించరని అన్నారు.రాష్ట్రంలో యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతుల పంటలకు సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి ప్రజలు కంకణ బద్ధులై ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ బహుళభరణం నర్సయ్య పంతులు, వైస్ చైర్మన్ మలిపెద్ది మల్లేశం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ బెల్లపు యాదయ్య, సర్పంచ్ ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగిటి కమలాకర్, మాజీ ఎంపిటిసి సుందరగిరి పరుశురాములు, మాజీ సర్పంచ్ లు గూళ్ల ఆనందం, అందే భూపతి, ఊట్ల రవీందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు జిలాని, బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం, తౌటి యాదగిరి, నలుసాని లింగారెడ్డి, నాయకులు నల్ల బాల్ రెడ్డి, శనిగారం సత్యనారాయణ, మంతెన బాల్ రెడ్డి, గవ్వల గణేష్, పిడిశెట్టి గౌరీష, డాకూరి తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ యూత్ కార్యకర్త ఇట్టబోయిన రాజు తల్లి బాలవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి సమాచారం అందించడంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోన్ ద్వారా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం ద్వారా తన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బూరుగు నరసింహులు, సీనియర్ నాయకులు షరీఫ్, సిద్ధిక్, బోయిని మనోహర్, రాచకొండ సాయిలు, బాలకృష్ణ, కొమురెల్లి, యాదగిరి, బూరుగు మల్లేశం, నాయని ప్రభాకర్, జంగిటి శ్రీనివాస్, బోయిని ఆంజనేయులు, కోడిపల్లి నరేష్, బొప్పే నాగయ్య, పిడిశెట్టి గౌరీశ, పవన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ రామాలయం వద్ద మహా అన్న ప్రసాద కార్యక్రమం



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండల కేంద్రంలోని రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిద్ధి వినాయక మండపం వద్ద బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జంగిటి కమలాకర్ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి హాజరై అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో మండల ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, అన్నప్రసాద దాత డాక్టర్ జంగిటి కమలాకర్ లను రామాలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దామెర మల్లేశం, మండల యూత్ అధ్యక్షులు గూడ రవీందర్ రెడ్డి, పిడిశెట్టి గౌరీశ, యూత్ నాయకులు రాజు, పవన్, రాజు, రామాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలి



**చేర్యాల మేజర్ న్యూస్ ....**

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోది మాతృమూర్తి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ చేర్యాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్, పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసారు . బీహార్లో జరిగిన ఒక ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యాలను అభ్యంతరకరంగా ఉన్నాయని వాటిని ఉపసరించుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు ఈ నిరసనలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోతుగంటి రాందాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్ధి లింగం ,మన్నె సత్య వర్ధన్, కాటం సురేందర్, కుర్రారం బాల నరసయ్య, ఈది రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, కేతోజు చంద్రశేఖర్ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాలకుంట్ల మనీష్, మండల కార్యదర్శి పోలోజు రవి చారి, గుడ్ల అంజయ్య, వెలుగల వినయ్ కుమార్, ఉట్లపల్లి సురేష్, రవీందర్ రెడ్డి, మారబోయిన మహేష్, కేతోజు సాయికుమార్ చారి, చిన్నమల్ల రాజు, గుంటి రాములు, బిట్ల వెంకటేష్ ,ఖాత నాగరాజు, ఆవుల నవీన్, ఆవుల సందీప్, దేవులపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలని బిజెపి నాయకుల నిరసన

**మద్దూర్ మేజర్ న్యూస్....**



మద్దూర్ మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ(బిజెపి) జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎంపిటిసి కోరెళ్ళ రాజు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాలలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ లో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు కాలేదని అనర్హులకు ఇందిరమ్మ ఇండను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మండల వ్యాప్తంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరేళ్ల కిరణ్ గౌడ్, జనరల్ సెక్రెటరీలు బియ్య రమేష్, బొంగోని బాలు గౌడ్, సీనియర్ నాయకులు రాపాక బుచ్చిరెడ్డి, కుంభం రవీందర్ రెడ్డి, బిజెపి యువ నాయకులు గుండెగోని రాజు గౌడ్, కేంగెర్ల నరేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ కార్యక్రమం....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలోని పాఠశాలలో మండల ఎంపీవో గద్ద వెంకటేశ్వర్లు మండల విద్యాధికారి వరదరాజు సోమవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మునగ, సింధూర, మందార, గులాబి తదితర పూల మొక్కలను నాటారు. అనంతరం ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రబాను, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వినతి

**చేర్యాల మేజర్ న్యూస్**



చేర్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వరి, పత్తి, కంది, మొక్కజొన్న పంటలకు ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి చేర్యాల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ. ఇటీవల వారం రోజుల పాటు కురిసిన భారీ వర్షాల వల్ల వరి,మొక్కజొన్న,పత్తి, కంది, పంటలు మొత్తం దెబ్బతిని రైతులందరూ నష్టపోయారు. అందువల్ల నష్టపోయిన రైతులకు వెంటనే క్షేత్రస్థాయిలో మండల వ్యాప్తంగా అధికారులు పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల పరిహారం వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలని కత్తుల భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లవ్వ, మల్లవ్వ, లక్ష్మి, రమేష్, నర్సింలు, కనుకయ్య, మల్లేశం, ప్రశాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.